క్లుప్తంగా

ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల ఆహ్వానం

బీబీనగర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేయనున్న ఇళ్ల స్థలాలకు నిరుపేదలు దరఖాస్తుల చేసుకోవాలని తహసీల్దార్ అశోక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రావిపహాడ్‌లో 132సర్వే నంబర్‌లో 26మందికి, చిన్నరావుల పల్లిలోని సర్వే నంబర్ 4లో 15మందికి, నీల తండాలో 135సర్వే నంబర్‌లో 18మందికి ఇళ్ల పట్టాలను ఇవ్వనున్నట్లు, దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తించి రిజర్వేషన్ల ప్రకారం 6న లాటరీ తీయనున్నట్లు పేర్కొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు..

బీబీనగర్: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలో ఐదేళ్ల కోర్సు ఇంటిగ్రేటెడ్ ఎంఏ(ఎకనామిక్స్)లో ప్రవేశం కోసం ఈ నెల 12 వరకు ఆన్‌లైన్‌లో మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న రాత పరీక్ష ఉంటుందన్నారు.

అందుబాటులో విత్తనాలు

రామన్నపేట : రామన్నపేట సింగిల్‌విండో కార్యాలయంలో సబ్సిడీపై ఇచ్చే వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సింగల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీయూ 1010, కే ఎస్ ఎం 118, జేజీఎల్ 244423, బీపీటీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయనీ, 25కిలో బస్తాకు రూ. 883 చెల్లించి తీసుకోవాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలం శేఖర్, ఉపాధ్యక్షుడిగా బాలం జంగయ్య, ప్రధానకార్యదర్శిగా బాలం శ్రీను, కోశాధికారిగా కొయ్యడి లింగస్వామి, గౌరవ సలహాదారుడిగా మారేష, సభ్యులుగా శోభన్, శ్రీశైలం, మల్లేషం, మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకటేశం, కృష్ణారెడ్డి, ప్రభాకర్, నర్సిరెడ్డిలు ఎన్నికయ్యారు.

ఓటరు నమోదును జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ జయమ్మ

ఆత్మకూరు(ఎం): ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎం. జయమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తులను బీఎల్‌ఓలకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో డీటీ వి. విజయలక్ష్మి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాలు



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

మోటకొండూర్: మండల కేంద్రంలో గురువారం గ్రామదేవతలు పోషమ్మ, కట్టమైసమ్మ, ఎల్లమ్మ, కంఠమహేశ్వరస్వామి, బీరప్ప, మాతమ్మ పండుగలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలు మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, కులసంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి



నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సింహ, భువనగిరి పార్లమెంట్ రైతుసంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులు గ్రామంలో ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అనుమతులు ఇప్పించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నీల యాదయ్య, తెలుగు యువత మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్‌బేగ్, నకిరేకంటి గణేష్, నర్సింహ, వెంకటేశం, గంజి వీరయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన 'దశాబ్ది' సంబరాలు

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. అమర వీరుల స్మారకస్థూపానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ : తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయంలో..



భువనగిరిటౌన్ : సీపీఐ కార్యాలయంలో..



ఆత్మకూరు(ఎం): తహసీల్దార్ కార్యాలయంలో..



రామన్నపేట : జాతీయజెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మోటకొండూర్: తహసీల్దార్ కార్యాలయంలో..



అడ్డగూడూరు : తహసీల్దార్ కార్యాలయంలో ..



చౌటుప్పల్ : దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న జడ్జి మహతి వైష్ణవి



రాజాపేట : జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బీబీనగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ



మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో..



భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



ఆలేరురూరల్ : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



సంస్థాన్ నారాయణపురం : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ గుత్త ఉమాదేవి



భువనగిరిటౌన్ : మలిదశ తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్న జిల్లా జడ్జీలు



గుండాల : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న అధికారులు



వలిగొండ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గణేష్ నాయక్



యాదగిరిగుట్ట రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..



యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



చౌటుప్పల్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆర్డీఓ వెంకటఉపేందర్‌రెడ్డి



భువనగిరిటౌన్ :: ఎంపీడీఓ కార్యాలయంలో..

అమరవీరులకు నివాళి



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, నాయకులు

భువనగిరి టౌన్ : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఎంపీ బూర నర్సయ్యగౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, మాయ దశరథ , చిక్క కృష్ణ, సురకంటి రంగారెడ్డి, పడాల శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం మరువలేనిది

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగం మరువలేనిదని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లాయిఖ్‌అహ్మద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పరిష్కరించుకుని తెలంగాణ అమరవీరుడు సయ్యద్ మహెబూబ్‌పాషా తల్లిదండ్రులను పరామర్శించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బబ్బు, అహ్మద్, సల్మాన్‌ఖాన్, హబీబ్, నయీమ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా శ్రవణ్‌కుమార్

ఆలేరురూరల్ : బీజేపీ ఆలేరు పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడిగా చిక్క శ్రవణ్‌కుమార్‌ను నియమిస్తూ శుక్రవారం ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్‌లు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, కటకం రాజు, ఉపాధ్యక్షుడు కల్లె రాజు, రమేష్, సందీప్, మురళి, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పేరపు ఆనంద్, గంగేష్, నర్సింహరెడ్డి, తోట మల్లయ్య, బందెల సుభాష్, కిషన్, హనుమంత్, సోమయ్య, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, శంకర్, సత్తయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఈ నెల 12న చేపట్టనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాడూరు చంద్రయ్య అన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ తాడెం రాజశేఖర్, నాయకులు తాడూరు కిష్టయ్య, పచ్చర్ల జగన్‌మోహన్. వడిచర్ల కృష్ణ, తాడూరు భిక్షపతి, మల్లేష్, సిరిపంగ సుభాష్, చిరంజీవి పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐ తీరుపై విమర్శలు

మోత్కూరు : పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ షూ ధరించి జాతీయ జెండాను ఎగురవేయడం, మహనీయుల చిత్ర పటాలకు నివాళులర్పిన తీరుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పలువురికి ఆదర్శంగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులే ఇలా ప్రవర్తించడం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు.

రైతు దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలి

చౌటుప్పల్ : రైతు దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని రైతు వేదికలను శుక్రవారం సందర్శించారు. శనివారం జరిగే రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లస్టర్ల వారీగా రైతు వేదికల్లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్లస్టర్‌లో వెయ్యి మందికి తగ్గకుండా రైతులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేయాలన్నారు. సామూహిక భోజనాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, ఎంపీఓ నర్సింహ రావు, పంచాయతీ సెక్రటరీ వంగాల సైదిరెడ్డి, ఏఈఓ శ్రావ్య పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదిక పరిశీలన



సంస్థాన్ నారాయణపురం : రైతు వేదికను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ కృష్ణా రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రైతు వేదికను శుక్రవారం జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి పరిశీలించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించనున్న రైతు దినోత్సవ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహ్మదాబాద్ గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాములు, ఏఓ ఉమారాణి, ఎంపీఓ నర్సింహా రావు, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సోమన్న

వలిగొండ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఈ నెల 11న నల్లగొండలో నిర్వహించనున్న మహాసభను జయప్రదం చేయాలని ఎమ్ఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 న నల్లగొండలో నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంద శంకర్, నల్ల చంద్ర స్వామి, కొమిరె స్వామీ, సందెల శ్రీనివాస్, దుబ్బ దానయ్య, బోడ సునీల్, ఇటుకల దేవేందర్, శ్రీశైలం, ఝాని, లింగ్స్ స్వామి, రామచంద్రం, సుదర్శన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గణపతిపూజ, హోమం, సర్వదేవత ఆహ్వానం, ధ్వజారోహణం, ఎల్లమ్మ దేవతకు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మల్లయ్య, శైలజభాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, శంకర్, సాయిలు, కృష్ణారావు, శంకర్, ఎంఎస్‌గౌడ్, భాస్కర్, చంద్రశేఖర్, శ్రీను, వెంకటేష్, రమేష్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పట్టణంలోని హౌజింగ్‌బోర్డు ముస్లీంల ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, జహంగీర్, అమానతుల్లా, హిదాయతుల్లా, సోహెల్, ఇర్షాద్, అస్లం ఉన్నారు.

చందుపట్లలో..

మండలంలోని చందుపట్ల గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన ఎలిమినేటి మల్లారెడ్డి, అధ్యక్షుడు చిన్నం వెంకటేశం , సిరికొండ శికుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్, బ్లాక్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహ, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు జీంద్రు అంజిరెడ్డి, ఎండి.ఖయ్యూం, నల్ల నర్సింహ, కేతరాజు అచ్చయ్య, బత్తుల శ్రీహరి, చంద్రకళారెడ్డి, శ్రీను, విక్రమ్, రవీందర్‌రెడ్డి, నర్సింహ, రాజేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య, పార్టీ నాయకుడు సాల్వేరు అశోక్, ఎండీ జమీరోద్దీన్, సింగనబోయిన జంగయ్య, నోముల లింగస్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపెల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నోముల నరేందర్, నరాముల మల్లేశం, లక్ష్మీనరసింహ, ఎల్లయ్య, సత్యనారాయణ, గంగయ్య, స్వామి, మల్లేశం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



భువనగిరి : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం): సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



మోత్కూరు : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్, నాయకులు విష్ణు, రమేష్, మెరుగు శశికళ, కట్కూరి పాండు, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, అనిల్, సుధీర్, జింకల కుమార్, మహేందర్, సుభాష్, జయసూర్య, నవీన్, చందు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కందడి అనంతరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు పొడిచేడు, పాటిమట్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, బాలరాజు, పైళ్ల సోమిరెడ్డి, జయశ్రీ, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, నర్సింహ, నాగార్జున్‌రెడ్డి, రంగారెడ్డి, స్వామిరెడ్డి, నాగయ్య, రాములు పాల్గొన్నారు.